# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 15 | గురువారం, 11 డిసెంబర్ 2025




# అంతా రెడీ..

- సజావుగా ఎన్నికల నిర్వహణ
- ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

2




## కడియం శ్రీహరి క్షమాపణ చెప్పాలి

- పూటకో పార్టీ మారేది ఎవరో ప్రజలకు తెలుసు!
- బీఆర్ఎస్ గుండాలను పోలీసులు అరెస్టు చేయాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

3 లో



భారీగా నిల్వ ఉంచిన

## మద్యం పట్టివేత

- సర్పంచ్ సహా ముగ్గురుపై కేసు నమోదు

3 లో





# సజావుగా ఎన్నికల నిర్వహణ

- ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





**జనగామ, మన చౌరాస్తా :** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. చిల్పూర్, స్టేషన్ ఘనపూర్, లింగాల ఘనపూర్, జాఫర్ ఘడ్, రఘునాథ్ పల్లి మండలాల్లో.. నేడు జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను వారు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణిని పరిశీలించారు. ఘన్పూర్ లోని జడ్పీ పాఠశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ని చెక్ చేశారు. చిలుకూరు, రఘునాథ్ పల్లి జడ్పీ సెకండరి స్కూల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి... పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్సర్వర్ లతో మాట్లాడి విధులను క్షుణ్ణంగా వివరించారు. పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన భోజన సదుపాయాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్వయంగా పరిశీలించి.. పోలింగ్ సిబ్బంది కి వడ్డించారు. లింగాల ఘనపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ అదనపు కలెక్టర్ పింకేష్ కుమార మంగళవారం పరిశీలించారు.ఎన్నికల నిర్వహణలో కీలక భాగమైన ఈ కేంద్రంలో పోలింగ్ పార్టీల బయలుదేరే కౌంటర్లు, సామగ్రి పంపిణీ ఏర్పాట్లు, రిసెప్షన్ డెస్కులు, నియంత్రణ గదులు, భద్రతా చర్యలు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలను అదనపు కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.









## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను

# పరిశీలించిన అధికారులు



**వరంగల్, మన చౌరాస్తా :** గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బాల మాయాదేవి తో కలసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి బుధవారం సందర్శించారు. వరంగల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వర్ధన్నపేట మండల పరిషత్ కార్యాలయం, రాయపర్తి జెడ్పి హెచ్ఎస్ లో, పర్వతగిరి తెలంగాణ మోడల్ స్కూల్ లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ఏర్పాటుచేసిన గ్రీన్ పోలింగ్ స్టేషన్లను సాధారణ పరిశీలకులు, కలెక్టర్ లు పరిశీలించారు. ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి, నోడల్ అధికారులు సురేఖ, రవీశంకర్, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, స్థానిక అధికారులు ఉన్నారు.








# కడియం క్షమాపణ చెప్పాలి

- **పూటకో పార్టీ మారేది ఎవరో ప్రజలకు తెలుసు!**
- **బీఆర్ఎస్ గుండాలను పోలీసులు అరెస్టు చేయాలి**
- **సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** సీపీఎం పార్టీపై నోరు పారేసుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే పార్టీ శ్రేణులకు క్షమాపణ చెప్పాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. అవకాశవాద రాజకీయాలు చేస్తూ.. పూటకో పార్టీ మారేది ఎవరో ప్రజలకు తెలుసని.. అలాంటి వ్యక్తులు నికార్సైన కమ్యూనిస్టులపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. బుధవారం జనగామ పార్టీ కార్యాలయంలో సీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి నేతృత్వంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు అబ్బాస్ అలీతో కలిసి జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడారు. చిల్పూర్ మండలం కిష్టాజిగుడంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి సీపీఎం పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు తెలిపారు. కడియం బేషరతుగా సీపీఎం పార్టీకి, పార్టీ శ్రేణులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కడియం శ్రీహరి మొదటగా టీటీపీలో ఉండి ఉండి టీఆర్ఎస్‌కు పోయి టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి పార్టీలు మారుస్తున్న ఆయన తమను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఓ సీనియర్ రాజకీయ నేత అయిన ఆయన తన స్థాయిని మర్చిపోయి ప్రవర్తించడం సరికాదన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే విప్లవ పార్టీ కార్యకర్తలపై ఇష్టం వచ్చినట్లు విమర్శించడం సరైంది కాదన్నారు. అధికారం శాశ్వతం కాదని, గౌరవాన్ని కాపాడుకునే విధంగా భాష ఉండాలని హితవుపలికారు.

### ఎదుగుదలను ఓర్వలేక దాడులు..

సీపీఎం పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ గుండాలు తమ నాయకులపై దాడులుకు పాల్పడుతున్నారని ఆ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడు అబ్బాస్ అన్నారు. లింగాలగణపురం మండలం సిరిపురంలో సిపిఎం మండల కార్యదర్శి ఇంటిపైకి వచ్చి కుటుంబంపై దాడి చేసిన బీఆర్ఎస్ గుండాలను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడికి ప్రయత్నించిన కళ్యాణ్, సంజీవ, చిటకూరు మల్లేష్, చిటకూరు అశ్విని, బండ అశోక్, బర్ల ఐలయ్యపై చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీఓడిపోతామని భయంతో మండల కార్యదర్శిపై కుటుంబంపై దాడికి పూనుకున్నారన్నారు. కాగా, ఈ దాడితో మనస్తాపానికి గురై ఆత్మహత్యా యత్నం చేసిన ఉపేంద్రను బుధవారం సీఎం నాయకులు పరామర్శించారు.

### ఎస్సైని సస్పెండ్ చేయాలి..

సీపీఎం మండల కార్యదర్శి కుటుంబం జరిగిన దాడి ఘటనపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని లింగాలగణపురం ఎస్సైని సస్పెండ్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శిపై మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంపై డీసీపీ, సీఐలకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పుత్కనూరి ఉపేందర్, లింగాలగణపురం మండల కార్యదర్శి కరుణాకర్, గ్రామ కార్యదర్శి కృష్ణమూర్తి, నాయకులు బంద్రు చిన్న ఎట్టయ్య, దుర్గి బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిబంధనలపై అవగాహన సదస్సు

**దూల్మిట్ట మన చౌరస్తా:** దూల్మిట మండలము యందు 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 ,ఎన్నికలలో పోటీ చేస్తున్న సర్పంచ్ మరియు వార్డ్ సభ్యుల అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి మరియు ఎన్నికల ఖర్చుల గురించి అవగాహనా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ అవగాహనా కార్యక్రమమంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అధికారి నిశాంతి ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమ నిబంధనలు మరియు ఖర్చులు ఏవిధంగా చెయ్యాలో చెప్పడం జరిగింది. అదే విధంగా ఇట్టి ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణము యందు నిర్వహించుకోవాలని చూచన చేశారు .ఈ అవగాహన కార్యక్రమము యందు ఎంపీడీఓ వీర రాజు, తహసీల్దార్ ఫహిమోద్దీన్, ఎంపీవో మాధవ్ జాదవ్, మండల్ అబ్సర్వర్ యాదగిరి, పంచాయతీ కార్యదర్సులు, ఎంపీడీఓ ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.



# భారీగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

మద్దూరు, మన చౌరాస్తా: ఎన్నికలు వచ్చాయంటే సారా సీసా, ఆకుపచ్చ నోటుతో ప్రజలను మభ్యపెడుతూ బరిలో నిల్చున్న అభ్యర్థులు ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ ఓటును పొందడానికి ఆలోచిస్తూ ఉన్నారు. మద్యం సీసాతో డబ్బుతో ప్రలోభాలకు గురిచేసి ఆ గ్రామ అభివృద్ధిని ఆకాశానికి వదిలేస్తున్నారు. ఎన్నికల నియంత్రణ అధికారులు పదేపదే అభ్యర్థులకు ఎలాంటి మద్యం గాని డబ్బు గాని పంపిణీ చేయకూడదని అదేవిధంగా వ్యక్తిగతమైనటువంటి లాభాలను చేకూర్చే విధానము అది చట్ట విరుద్ధమని చెబుతున్నప్పటికీ అభ్యర్థులు మాత్రం వాటికే ముగ్గు చూపుతున్నారు. ఇలాంటి సంఘటన మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో భారీగా నిల్వ ఉంచిన మద్యం ను పట్టుకొన్న సంఘటన జరిగినది. మద్దూర్ ఎస్సై కి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు ఎన్నికల ప్రచారం వేళ భారీగా నిల్వ ఉంచిన మద్యం ఉన్నట్లు తెలవడంతో ఎస్సై తన సిబ్బందితో కలిసి బైరాన్ పల్లి గ్రామ శివారులో గల దేవునూరి దేవదాసు వ్యవసాయ క్షేత్రం పత్తి చేనులో అక్రమంగా భారీగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దేవునూరి దేవదాసు, దాసరి శ్రీనివాస్ లను అదుపులోకి తీసుకుని, బైరాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి అయిన రాజమల్లుపై ఎక్కువ మొత్తంలో మద్యం అమ్మిన ధూలమిట్ట వైన్స్ షాప్ ఓనర్ పై కేసు నమోదు చేసినట్లు మద్దూరు ఎస్సై తెలిపారు. సీజ్ చేసిన మొత్తం మద్యం 86.4 లీటర్లు కాగా రూ.95,040/ విలువగా తేల్చారు.






# ఎన్నికలపై అవగాహన సదస్సు

**కొమురవెల్లి, మన చౌరాస్తా:** మండల కేంద్రంలోని ఈ నెల 17వ తేదీన జరగబోయే స్థానిక సంస్థల సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులకు మోడల్ కోడ్ పై ఎన్నికల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురవెల్లి మండల ఎంపీడీవో బండి లక్ష్మప్ప మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రజలందరూ కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మహేష్, మండల విద్యాధికారి రమేష్,మరియు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు,కొమురవెల్లి మరియు వివిధ గ్రామాల నుండి పోటీ చేస్తున్న సర్పంచులు మరియు వార్డ్ మెంబర్ల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

**కొమురవెల్లి, మన చౌరస్తా :** కొమురవెల్లి మండలంలో కొమురవెల్లి గ్రామానికి చెందిన స్వాములపల్లి శ్రీనివాస్ చారి అమ్మ స్వాములపల్లి మల్లమ్మ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. వారి కుటుంబానికి బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి 50 కేజీల బియ్యం అందజేశారు. బీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యుడు గజ్జె వెంకటేష్ మాట్లాడుతూ ఏ ఆపదలో ఉన్నా మేము మీ వెంట ఉంటాము అని అన్నారు. కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామానికి చెందిన నాయకులు, బీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



త్రివిక్రమ్.. వెంటకటేశ్ కాంబోలో..

# ఆదర్శ కుటుంబం

త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా రూపొందుతున్న మూవీని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు 'ఆదర్శ కుటుంబం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'హౌస్ నం47 ' అనేది ఉప శీర్షిక. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన తర్వాత దీనికి సంబంధించిన ఎన్నో పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. వాటికి చెక్ పెడుతూ ఈ టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. అలాగే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ బుధవారం నుంచి ప్రారంభమైనట్లు తెలుపుతూ వెంకటేశ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. వచ్చే ఏడాది వేసవిలో దీన్ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. తాజాగా పంచుకున్న ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ సింపుల్‌లుక్‌లో మధ్యతరగతి వ్యక్తిగా ఆకట్టుకుంటున్నారు. సంచలన విజయం సాధించిన 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత వెంకటేశ్ సోలోగా నటిస్తున్న సినిమా ఇదే. వెంకటేశ్ కథానాయకుడిగా ఇదివరకు వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. త్రివిక్రమ్ గత చిత్రాల్లాగే ఇందులోనూ ఇద్దరు నాయికలకు అవకాశమున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆ పాత్రల కోసం త్రిష, నిధి అగర్వాల్‌తో పాటు రుక్మిణీ వసంత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం బలంగా వినిపిస్తోంది. దీనితో పాటు వెంకటేశ్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. చిరంజీవి`అనిల్ రావిపూడి కాంబోలో రానున్న 'మన శంకర వరప్రసాద్'లో అతిథి పాత్రలో కనిపించనున్నారు. అలాగే 'దృశ్యం `3'తో మరోసారి థ్రిల్ పంచనున్నారు.





Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**